# యవనిక

## రేడియో నాటకాలు



అత్తలూరి విజయలక్ష్మి

# యవనిక

## (రేడియో నాటకాలు)



రచన

**అత్తలూరి విజయలక్ష్మి**

# RADIO NATAKALU

*(A Compilation of Dramas)*

*by* **ATHALURI VIJAYA LAKSHMI**

First Edition: June' 2013
(VIJAYA NAMA SAMVASTHRAM)

Copies : 500
Price : Rs. 125/- $ 3

© Author

Title Design : **Shakeel Ahmed**
(9959652570)

Copies can be avail at
**Smt.A. Vijaya Lakshmi**
# 1- 4 - 880/2/11, SBH Colony
Gandhi Nagar, Hyderabad- 500080.
Phones : Cell.No: 9951250144, 9676881080
e-mail : athaluri_vijaya@ yahoo.com
*and*
**Visalandhra Bookhouse**
**Navodaya Bookhouse**

DTP& Layout
**Rayasam DTP Works**
Sri. Rayasam Purandhar
Rayasam Publications
Flat.No. 506, Vasavi Arcade, Vasavi colony, Hyd-35.
7799456214, 9703344804

Printed at
**Karshak Art Printers**
40, APHB, Vidyanagar, Hyderabad-44
040-27618261

# ఈ నాటక రచనల నేపథ్యంతో

వారపత్రికలు, రేడియో తప్ప మరో కాలక్షేపం లేని రోజుల్లో ఆదివారం నాడు ప్రసారం అయ్యే రేడియో నాటకం వినడానికి ఇంట్లోవాళ్లు, రేడియోలేని పక్కింటివాళ్లు కూడా రేడియో చుట్టూ కూర్చుని ఎంతో ఆసక్తిగా మరెంతో శ్రద్ధగా ఎదురుచూడడం నాకు బాగా గుర్తు... శారదా శ్రీనివాస్‌గారి మధురస్వరం, చిరంజీవిగారు, నండూరి విఠల్‌గారి లాంటి వాళ్ల గంభీరమైన స్వరాలు రేడియో నాటకానికి ఆరోజుల్లో ప్రాణం....

అలా విన్న వాటిల్లో అనేకమంది ప్రముఖుల రచనలు ఉన్నాయి.. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం నుంచి ప్రసారం అయిన కన్యాశుల్కం, వరవిక్రయం, పావలా, గణపతి ఇంకా అనేక నాటకాలు శ్రోతల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాయి. నండూరి విఠల్‌గారు, శారదాశ్రీనివాసన్‌గారు కలసి పాల్గొన్న సీతాపతి సంసారం లాంటి కామెడీ కూడా మర్చిపోలేం... ఇంట్లో అమ్మ, నాన్న వాళ్లమిత్రులు ఆ నాటకాల గురించి మాట్లాడుకుంటుంటే నా పేరు కూడా ఎప్పుడైనా రేడియోలో వినిపిస్తే బాగుండు అని ఆశపడిన రోజులు, అసలు ఎప్పుడైనా వినిపిస్తుందా అని సందేహించిన రోజులూ ఉన్నాయి.

అయితే ఆ భగవంతుడి దయవలన నాపేరు, నా స్వరం కూడా రేడియోలో లెక్కలేనన్ని సార్లు ప్రసారం అవడం నా జీవితంలో జరిగిన ఓ అద్భుతం... చిన్నపిల్లల కార్యక్రమంలో పాటపాడడంతో మొదలైన నా ఆకాశవాణి ప్రస్థానం నేను కూడా ఆకాశవాణి ఉద్యోగినే అనే అనుమానం నాకు తెలిసిన,

తెలియని ప్రతివారిలో కలిగేంతవరకూ సాగిందంటే నా అనుబంధం ఆకాశవాణి తో ఎంతలా పెనవేసుకుపోయిందో అర్థం అవుతుంది... ఒక ఏడాది కాదు, రెండేళ్లుకాదు సుమారు 40 ఏళ్ల అనుబంధం ... కథలు, నాటికలు, స్కెచ్‌లు, డాక్యుమెంటరీలు, ఇంటర్వ్యూలు, నాటకాల్లో పాత్రలు చదవడం ఒకటేమిటి రేడియోనే జీవితంగా గడిచిపోయింది.

అలాంటి రేడియోలో నేను రాసిన పావుగంట, అరగంట నాటికలతోపాటూ గంట నాటకం ప్రసారం అవడం మామూలు విషయం కాదు...అతిరథ మహారథులెందరో ఏలిన ఆ సామ్రాజ్యంలో నాకూ స్థానం లభించింది. వారందరి పేరుతో పాటు నా పేరూ శ్రోతలకు పరిచితం అయింది. అంతకన్నా ఏం కావాలి?

ఆదివారం మధ్యాహ్నం మూడు నుంచి నాలుగు గంటల వరకు నేను రాసిన నాటకం ప్రసారం కావాలి. అది ఒక స్వప్నం .. ఆ స్వప్నం నెరవేరింది. ఒక ప్రముఖ రచయిత్రిగా స్థానం ఇచ్చింది రేడియో. .. అందుకే నేటికీ నాకు రేడియోనే ఇష్టం. ...

మొదట్లో నాటకం రాయడాన్ని యజ్ఞంలా భావించాను... ఆ తరవాత అలవోకగా రాయగలిగాను.. చిరుజల్లు, దోషి, వేట, అభ్యుదయం ఎక్కడ? వంటి పావుగంట, అరగంట నాటికలతో ప్రారంభించిన నా రేడియో నాటక రచన జీవన సమరం అనే గంట నాటకంతో పుంజుకుంది...

నేనీ సంకలనంలో అందిస్తున్ననాటకాలు గురించి కొన్ని మాటలు...

## జీవనసమరం

1995లో అనుకుంటా ఆదివారం మధ్యాహ్నం 3.00– 4.00 వరకు ప్రసారం అయింది....

నా ఈ జీవనసమరం ఎంత విజయవంతమైన నాటకంగా నాకు పేరుతెచ్చిపెట్టిందో తల్చుకుంటే గర్వంగా అనిపిస్తుంది.. ఆ రోజుల్లో నిరుద్యోగం ఎంత తీవ్రంగా ఉండేదో, ఎంత పెద్ద సాంఘిక సమస్యో నేను అనుభవించాను... అయితే కృషితో నాస్తి దుర్భిక్షం అనే నానుడికి సాక్ష్యంగా అపర్ణ, ప్రసాద్‌ల

పాత్రలు, వైట్‌కాలర్ జాబే జాబ్ అనుకుంటూ తన చదువుకి తగిన ఉద్యోగం వస్తేనే చేస్తాను అంటూ అందిన ప్రతి అవకాశం జారవిడుచుకుంటూ, ఫాల్స్ ప్రిస్టేజీతో నలిగిపోయే వ్యక్తిగా కల్యాణ్ పాత్ర, సమస్యలతో సహవాసం చేస్తూ ఆత్మవిశ్వాసంతో ధైర్యంతో జీవనపోరాటం చేస్తున్న నీహారిక పాత్ర ఇలా ప్రతి పాత్రలోనూ జీవం నింపి నేను పాత్రలు సృష్టిస్తే కళాకారులు ప్రాణ ప్రతిష్ట చేశారు...

రెండో నాటకం

## జడ్జిమెంటు...

ఇదికూడా దాదాపు అదే సంవత్సరం ప్రసారం అయింది. ఆరోజు నాకు బాగా గుర్తు మహానటుడు, ఆంధ్రుల పౌరుషాన్ని ప్రతిభా, పాటవాలను సమస్త ప్రపంచానికి చాటిన మహావ్యక్తి నందమూరి తారకరామారావు గారు మనందరినీ విడిచిపెట్టి వెళ్లినరోజు.. ఓ పక్క విషాదం... మరోపక్క నా నాకటం ప్రసారం అవుతోందన్న ఆనందం.. మర్చిపోలేని రోజు.

అప్పట్లో వార్తాపత్రికలో వచ్చిన ఒక వార్త ఆధారంగా రాశాను ఈ నాటకం....

మహిళా కోర్టు జడ్జిగా రాధారాణిగారు ఉండేవారు... వారు డీల్ చేసిన ఒక కేసు తాలుకు వార్త ...

ఈ నాటకం రాసేటప్పుడు మా బాబాయిగారు, జడ్జీగారైన శ్రీ ఏ.ఏల్. నరసింహారావుగారు(మా నాన్న గారి పేరు కూడా ఏ.ఏల్..నరసింహారావు గారు కావడం విశేషం) తో ఈ నాటకంలో వచ్చే కోర్టు సీనుకి సంబంధించిన అనేక విషయాలు వారితో చర్చించి, వారి సలహా తీసుకుని రాయడం జరిగింది... మా బాబాయిగారికి కృతజ్ఞతలు...

## యవనిక..

ఇది కూడా భర్త సినిమాకి తీసికెళ్లలేదని, ఆత్మహత్య చేసుకున్న ఒక అమ్మాయి గురించిన వార్త చదివి రాశాను.. ఒక డాక్టర్‌ని, భావుకురాలైన ఒక కవయిత్రి వివాహం చేసుకుంటే ఎలా ఉంటుంది అనే ఆలోచనకి ఈ నాటకం

రూపకల్పన...

## కాంతిపురం రైల్వేస్టేషన్...

నా సాహితీ జీవితంలో ఈ నాటకం ఒక మైలురాయి.

వరకట్న సమస్య ఇతివృత్తంగా తీసుకుని శ్రోతల అటెన్షన్ డ్రా చేయడానికి చాలా కష్టపడ్డాను.. ముఖ్యంగా రైల్వే ప్లాట్‌ఫామ్ వాతావరణం సృష్టించడం మామూలు కాదు.. ఒక తీయని జ్ఞాపకం ఈ నాటకం..

## అమ్మదేవత..

ఇంక అమ్మదేవత గురించి చెప్పాలంటే పెద్దకథ. మనకి ఎన్నో గ్రామదేవతల ఆలయాలున్నాయి.. ఒక్కో గ్రామదేవతకి ఒక్కోకథ.. అలాంటి గ్రామదేవతల్లో ఒకటి ఈ అమ్మదేవత..

అప్పటి స్టేషన్ డైరెక్టరు శ్రీమతి దుర్గాభాస్కర్ గారు నా ఈ నాటకం చదివి ముచ్చటపడి,ఈ నాటికను ఆకాశవాణి పురస్కారాలకు పంపడానికి ఆసక్తి కనపరిచి, ఈ నాటకంను నాటికగా మార్చి అంటే నిడివి తగ్గించి గంట నాటకాన్ని అరగంటకు కుదించి, స్వయంగ పర్యవేక్షించారు... అందుకే ఇందులో కుదించిన భాగం మాత్రమే ప్రచురించడం జరిగింది.

## బలి...

మన సమాజంలో ఇంకా ఆరని మంటలా జ్వలిస్తూనే ఉంది జోగినీ వ్యవస్థ.. కొన్ని దుర్మార్గాలకీ ఆచారం అని పేరు పెట్టుకుని స్వార్థప్రయోజనాలు సాధించడం కొందరు దుర్మార్గులకి వృత్తిగా మారింది... అలాంటి ఒక వాస్తవ సంఘటనకు సంబంధించిన వార్త చదివి రాసిందే ఈ నాటిక ... ఈ నాటిక కొత్తగూడెం స్టేషన్ నుంచి ప్రసారం అయింది... ఈ నాటికకు ఆకాశవాణి అవార్డు రావడం నా అదృష్టం...

## శ్రద్ధాంజలి..

మేజర్ పద్మఫణి ఆచార్య కార్గిల్ యుద్ధంలో మరణించిన ఆనాటి విషాదం నన్ను ఈ నాటక రచనకు స్ఫూర్తినిచ్చింది.

ఇది కూడా రేడియో, టివి, రంగస్థల నాటికలుగా బాగా పేరు పొందింది..

నా రేడియో నాటకాలు కొన్ని రాఘవ గారు, చాలామటుకు కళాకృష్ణగారు, మరికొన్ని ఝాన్సీ కె.వి. కుమారిగారు నిర్వహించారు...

ఈ నాటకాల్లో ప్రాతలు పోషించిన వాళ్లల్లో కొందరి పేర్లుమాత్రం నాకు గుర్తున్నాయి...

వారిలో ప్రముఖులు అతిరథ మహారథులు చాట్ల శ్రీరాములుగారు, జె.వి. రమణమూర్తిగారు, మద్దూరి విజయలక్ష్మిగారు, శాంతాదేవి గారు కాగా, ప్రముఖ సినీఆర్టిస్టు విద్యాసాగర్ గారు వారి సతీమణి రత్నాసాగర్ గారు, ప్రముఖ డబ్బింగ్ కళాకారిణి శిల్ప, కోకా సంజీవరావుగారు, (విజయవాడ ఆకాశవాణి సీనియర్ అనౌన్సర్) నా కుమార్తె రాజేశ్వరి, ఎం.వి.హెచ్ ప్రసాద్‌బాబుగారు, రత్నకుమారి, పద్మావతి, సత్యప్రియ, జానకి, వసంతలక్ష్మి, కోట్ల హనుమంతరావు, వీరభద్రాచారిగారు, సుబ్బరాయశర్మగారు, సిద్ధప్పనాయుడుగారు, హరగోపాల్ గారు, రవిశేఖర్, మురళీకృష్ణ, యశోద, అనూరాధ, వసుంధర, తెలంగాణ శకుంతల ఇంకా ఎందరో కళాకారులు, కళాకారిణులు.. వారందరికీ ఈ సందర్భంగా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసుకోడం నా ధర్మం..

ఈ నాటకాలు చదివి అమూల్యమైన వారి అభిప్రాయం ముందు మాటగా రాసివ్వమని కోరిన వెంటనే సహృదయంతో అంగీకరించిన ప్రముఖ నాటక కర్త, నటులు రావికొండలరావుగారికి నా అభివందనాలు...

నా నాటకాలను అందంగా డిటిపి చేసి ఇచ్చిన రాయసం పురంధర్‌గారికి కృతజ్ఞతలు...

ఇప్పటివరకు నా నాటకాలకి శ్రోతలు, ప్రేక్షకులు ఉన్నారని తెలుసు.. వారందరి అభిమానమూ తెలుసు.. కాకపోతే ఈ సంకలనం ద్వారా పాఠకులను ఆహ్వానిస్తూ...

**మీ అత్తలూరి విజయలక్ష్మి**

# జీవనసమరం

పార్వతమ్మకు ముగ్గురు పిల్లలు. భర్త చనిపోయిన తర్వాత ఆయన ఉద్యోగం పెద్ద కొడుక్కు ఇస్తే అతను వాళ్ల కర్మానికి వదిలి స్వార్థంతో దూరమైపోతాడు. చిన్నకొడుకు కల్యాణ్ పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి వైట్ కాలర్ జాబ్‌కోసం వెతుకుతూ ఉంటాడు. అపర్ణ స్కూల్ ఫైనల్‌తో చదువాపేసి స్నేహితుడు ప్రసాద్‌తో కలిసి చిన్న వ్యాపారం ప్రారంభించి ఆ వ్యాపారంలో ఉన్నత స్థాయికి ఎదుగుతుంది. నీహారిక ఒంటరిగా జీవితంతో పోరాడుతూ కల్యాణ్‌లోని ఫాల్స్ ప్రిస్టేజిని పోగొట్టడానికి ప్రయత్నిస్తుంది. చివరకు సొంత చెల్లెలు కంపెనీలో మేనేజర్‌గా ఇంటర్వ్యూకి వచ్చిన కల్యాణ్‌లో పరివర్తన కలిగి అందరూ కలుసుకుంటారు..

## ప్రధాన పాత్రలు

పార్వతమ్మ
కల్యాణ్
అపర్ణ
ప్రసాద్
నీహారిక

# జీవనసమరం

(ఆఫీసు వాతావరణం ఇంటర్వ్యూకోసం వచ్చినవాళ్ల సంభాషణ)

కేశవరావ్ : హాలో.. మీ పేరు?

రవికుమార్ : ఐ యామ్ రవికుమార్, మీరు..

కేశవ : నాపేరు కేశవరావ్..

రవి : గ్లాడ్ టు మీట్ యూ..ఆ ...ఇంటర్వ్యూ బోర్డులో ఎంతమంది మెంబర్స్ ఉన్నారో?

కేశవ : నలుగురున్నార్ట.. ఒకలేడీ కూడా ఉందిట..

రవి: అలాగా, ఎన్ని వేకెన్సీస్ ఉన్నాయో మీకేమన్నా ఐడియా వుందా?

కేశవ : మొత్తం ఐదువేకెన్సీస్ ఉండవచ్చు... కొత్త బ్రాంచ్ ఏదో ఓపెన్ చేశారట... దానికి స్టాఫ్ కావాలిట...

రవి : కాండిడేట్స్ ఎంతమంది ఉంటారో?

కేశవ : ఏమోమరి... నిన్నమొన్న లేడీస్‌కి ఇంటర్వ్యూలు జరిగాయట... ఇవాళ రేపు జెంట్స్‌కి కాబోలు..

కల్యాణ్ : హలో! కొంచెం అలాజరుగుతారా..?

రవి : ష్యూర్ రండి కూర్చోండి .. మీ పేరు ?

కల్యాణ్ : కల్యాణ్...

రవి: ఇది మీకెన్నో ఇంటర్వ్యూ?

కల్యాణ్: ఎన్నో ఇంటర్వ్యూ అనేది చెప్పలేను కాని, లాస్ట్ అని మాత్రం చెప్పగలను...

కేశవ : అదేంటండి ? అలా అంటారు..

కల్యాణ్: వచ్చేశుక్రవారంతో నా ఏజ్ బార్ అయిపోతుంది... ఇక గవర్నమెంటు ఉద్యోగానికి పనికిరాను...

రవి: ఒక డోర్ క్లోజ్ అయితే మరో డోర్ ఓపెన్ అవుతుంది... మనిషి ఆశాజీవి గవర్నమెంట్ కాకపోతే వేరే ఏదో ప్రైవేటు కంపెనీ అయినా దేనికయినా టైమ్ రావాలి... అదృష్టం కూడా కలిసి రావాలి...

కల్యాణ్ : (పేలవంగా)ఇంతకాలం నుండి ఆ ఆశతోనే బతుకు తున్నాను...

ప్యూన్ : బాబూ మీలో కల్యాణ్ ఎవరు?

కల్యాణ్ : నేనే..

ప్యూన్: లోపలికి వెళ్లండి సార్ పిలుస్తున్నారు...

కేశవ : ఆల్‌ది బెస్ట్ కల్యాణ్ గారూ..

కల్యాణ్: థాంక్స్ ...

రవి : అన్నట్టు సుధీర్‌గారూ! మీరు లోపలికి వెళ్లొచ్చినట్టున్నారు.. ఇంకా ఇక్కడేవున్నారే ? రిజల్ట్స్ ఇప్పుడే చెప్పేస్తారా?

సుధీర్ : లేదండీ నాఫ్రెండ్ మూర్తి ఇంటర్వ్యూ కూడా అయిపోతే ఇద్దరం కలిసివెళ్లచ్చని... అదుగో వచ్చేసాడు... రారా మూర్తి ..

రవి : ఇంతకి లోపల ఏం ప్రశ్నలు వేస్తున్నారు?

సుధీర్ : ఏముంటుందండీ అర్థంపర్థంలేని ప్రశ్నలు బోలెడు అడిగారు... నాకెందుకో నమ్మకం పోయిందండి... నా అంచనా ప్రకారం వాళ్లు ఆల్‌రెడి కేండిడేట్‌ని సెలెక్ట్ చేసేసుకుని ఫార్మాలిటీ కోసం ఇంటర్వ్యూ నాటకం ఆడుతున్నారు...

రవి : అంత కచ్చితంగా ఎలా చెప్పగలుగుతున్నారు?

సుధీర్ : లేకపోతే ఏమిటి? వాళ్లకు కావలసింది అకౌంటెంట్ ... అడిగే ప్రశ్నలు పాలిటిక్స్ గురించి సాహిత్యం గురించి...

కేశవ : అసలేం అడగాలో తెలీదుకదండి.. కాని ఏదో ఒకటి అన్నట్టుగా ఇలాంటి ప్రశ్నలడుగుతారు..

రవి: ఈ కంపెనీకి బాగాపేరుంది... శాలరీస్ కూడా బాగా వుంటాయి... అంతేకాక ఇతర అలవెన్సులు కూడా చాలా వున్నాయి...

రవి: ఇదిగో కల్యాణ్ వస్తున్నారు... ఆ...కల్యాణ్‌గారూ ముందిలా కూర్చోండి.. లోపలేం అడిగారు చెప్పండి...టెన్షన్ భరించలేక పోతున్నాం...

ప్యూన్ : కేశవరావ్ సార్ ఎవరు?

కేశశ : నేనే.. వస్తున్నా..

కల్యాణ్ : ( ఆవేశంగా) అవసరంలేదు.. మిష్టర్ కేశవ్‌రావ్ యు నీడ్ నాట్ అటెండ్ దట్ ఇంటర్వ్యూ.. ఇదంతా ఒట్టి డ్రామా...

కేశవ : కల్యాణ్‌గారూ.. ప్లీజ్ రిలాక్స్.. ఎందుకంత ఆవేశపడుతున్నారు?

కల్యా : చూడండీ నాదగ్గర నేను ఇంటికి వెళ్లటానికి బస్సుచార్జీ కాక ఇంకా రెండున్నర రూపాయలు ఉన్నాయి... మీ అందరి దగ్గరా రూపాయన్నర అధికంగా ఉంటుందని నా అభిప్రాయం అవునా?..

కేశవ: అవును.. ఏం..?

కల్యాణ్ : అయితే రండి... మనమంతా మన ఈ చిన్నపరిచయానికి గుర్తుగా కలిసి పక్కనున్న కేంటీన్‌లో టీ తాగుదాం.... ఆ టీ తో మన ఇంటర్వ్యూ ప్రహసనానికి గుడ్‌బై చెబుదాం...

కేశవ : అనవసరంగా ఆవేశపడుతున్నారు... ఇదంతారొటీన్...టేకిట్ ఈజీ

కల్యాణ్ : హు...రొటీన్ ఇది? ఏదండి రొటీన్, వాళ్లకు కావల్సింది అకౌంటెంట్ కామర్స్ గ్రాడ్యుయేట్.. . మరి వాళ్ల ప్రశ్నలు

ఏంటి? గాలిబ్ కవిత్వానికి ఆధార భూతమైన కావ్యకన్య ఎవరు? నిజాం కాలం నాటి కళావైభవాలు ఏదేశపు సంస్కృతికి ప్రతిమలు? ఇలాంటివే అనవసరపు ప్రశ్నలు.. పూటతిండి కోసం అవస్థపడుతూ పొట్టచేత పట్టుకుని సర్టిఫికేట్స్ చంకనపెట్టుకుని భిక్షగాడిగా ఉద్యోగం కోసం తిరిగే నాకు నిజాంకాలంనాటి కళావైభవాలు, గాలిబ్ కవిత్వం ఇవన్నీ అవసరమా? వీటికి జవాబు నా కామర్స్ పుస్తకాల్లో దొరుకుతుందా? నా అర్హతలకి వాళ్లిచ్చే ప్రశ్నలకి సంబంధం లేకుండా ప్రశ్నలు వేసి నన్ను అసమర్థుడిగా చేతకానివాడిగా లెక్కకట్టి ఈ ఉద్యోగానికి పనికిరావు పొమ్మనటమే వాళ్ల ఉద్దేశ్యం. అందుకే ...అందుకే అలాంటి అర్థంపర్థంలేని ప్రశ్నలతో విసిగించి నా సహనాన్ని పరీక్షించారు.

కేశవ : కల్యాణ్‌గారూ! ఇలాంటివన్నీ మన నిరుద్యోగులకు అనుభవమైన విద్యలే కదా? కొత్తగా బాధపడానికేముంది?

రవి: జనరల్‌నాలెడ్జ్ ప్రశ్నలు మామూలే కదండీ...

కల్యాణ్ : (నిరసనగా) ఏం మామూలు! ఇది ఇంటర్వ్యూనా ...?

(ఆఫీసర్ ప్రవేశిస్తూ కోపంగా)

ఆఫీసర్ : ఏయ్ మిష్టర్ ..ఏవిటీ న్యూసెన్స్..లోపల ఇంటర్వ్యూ జరుగుతుంటే బయట ఏమిటీ గోల! సంస్కారం లేకుండా?

కేశవ : మీరు లోపల నిర్వహిస్తున్న రాచకార్యం గురించి చర్చిస్తున్నాం

ఆఫీసర్: వాట్ నాన్‌సెన్స్ యూ ఆర్ టాకింగ్?

కల్యాణ్: నేను మాట్లాడేది నానెసెన్స్ కాదండి.. మీరు ఇంటర్వ్యూలోఅడిగే ప్రశ్నలు నాన్‌సెన్స్.. మీక్కావలసిన కేండిడేట్స్‌ని ముందరే సెలక్ట్ చేసుకుని తర్వాత ఇంటర్వ్యూ నాటకం ఆడుతున్నారే అది నాన్‌సెన్స్ ..

ఆఫీసర్: అర్హత లేని వాళ్లకి ఉద్యోగాలిచ్చే కంపెనీ కాదిది... అయినా మీ

ఇంటర్వ్యూ అయిపోయిందిగా యూకెన్ గో..

కల్యాణ్: వెళ్లక ..మీరిచ్చే ఉద్యోగాల మీద ఆశలుపెట్టుకుని ఇంకా కూర్చుంటా మనుకుంటున్నారా? అసలు ఇలాంటి ఇంటర్వ్యూకి వచ్చి టైం వేస్ట్ చేసుకోవడం మాది బుద్ధి తక్కువ... ఇలాంటి పనులు చేసే మీలాంటి కంపెనీలను పేపర్ కెక్కించాలి...

ఆఫీసర్: (గట్టిగా) సుబ్బన్నా! ఈ కేండిడేట్‌ని ముందు బయటకు పంపించెయ్...

కల్యాణ్ : అంత శ్రమ పడక్కర్లేదు...మేమే వెళతాం. పదండి ఫ్రెండ్స్..

## విరామసంగీతం

(తలుపు చప్పుడవుతుంది)

అపర్ణ : (లోపల్నుంచి) ఎవరూ.. వస్తున్నా...

(తలుపు గడియ తీసినచప్పుడు)

అపర్ణ : నువ్వా అన్నయ్యా ఈవేళప్పుడు ఎవరొచ్చారా అనుకుంటున్నా అప్పుడే వచ్చేశావేం?

కల్యాణ్ : (నీరసంగా) కాసిని మంచినీళ్లవ్వమ్మా ...

అపర్ణ : అలాగే... ఇపుడే తెస్తా..

కల్యాణ్ : (స్వగతం) ష్ ... అబ్బా.. ఇంటర్వ్యూ వెల పదిరూపాయలు - ఫలితం నీరసం ...హు...(స్వగతం)...

అప ర్ణ: అన్నయ్యా! ఇదిగో మంచినీళ్లు ..

కల్యాణ్ : హా.. హమ్మయ్య (నీళ్లు త్రాగిన గుటక) అమ్మ పడుకుందా?

అపర్ణ : ఊ.. ఉదయం డాక్టరుగారొచ్చి ఇంజక్షన్ చేసివెళ్లారు. అరగంటైంది పడుకుని...

కల్యాణ్: పాలన్నా తీసుకుందా?

అపర్ణ : లేదు... బ్రెడ్ కూడా తినలేదు...

కల్యాణ్ : నువ్వు అన్నం తిన్నావా?

అపర్ణ : లేదు ..ఒక్కదాన్ని తినాలనిపించలేదు... మనిద్దరికి వడ్డిం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2021**

* * *